Reg. No. M. 2580

సం॥ చందా రు లు ౪.




జమీందారీ రయితుల ఆర్థిక సాంఘిక వ్యవసాయిక భాగ్యోదయమునకు

సంపుటము ౨ | శనివారము ౧౮—౨—౩౩ నెల్లూరు | సంచిక ౨౩-౨౪

# నెల్లూరుమండల జమీన్ రైతు మహాసభ.

—(౦)—

## 26 తేది రెండవసమావేశము జయంపులో జరుగనుండుట.

—(౦)—

సుప్రసిద్ధ రైతునాయకులరాక.

నెల్లూరు, ఫిబ్రవరి. 10

నేడుదయము నెల్లూరునందు నెల్లూరుమండల జమీన్ రైతునాయకులు ప్రతినిధులు సమావేశమై నెల్లూరుమండల జమీన్ రైతు మహాసభ సమావేశమును ఫిబ్రవరినెల 26 తేది ఆదివారమునాడు వెంకటగిరితాలూకా యందలి జయంపు గ్రామమున జరుపుటకు నిశ్చయించిరి. ప్రజాపక్ష నాయకులు, శ్రీయుతులు చల్లిని మునుస్వామినాయుడుగారు సభా ప్రారంభోత్సవమును జరిపెదరు. స్వామి వెంకటాచలము శెట్టిగారు అధ్యక్షత వహింతురు. సభకు రాజధానియందలి రైతు నాయకుల నేకులను దెత్తురు. శ్రీయుతులు వేమవరపు రామదాసు పంతులు, జాగర్లమూడి కుప్పుస్వామిచౌదరి, కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు, సాములపాటి వెంకటకృష్ణయ్యగారు, చెలసాని సత్యనారాయణగారు, యం. జి. పట్నాయకుగారు, విశ్వనాథదాసుగారు, సి. కోదండ రెడ్డిగారు, దివాన్ బహద్దరు యం. కే. రెడ్డిగారు, వి. టి. అరసుగారు, డాక్టరు పి. సుబ్బరాయనుగారు, గోగినేని రంగనాయకులుగారు, పి. వి. సుందర వరదులు గారు, కడియాల కోటయ్యగారు, తిరుత్తని జమీన్ రైతు నాయకులు గుండా రెడ్డి రంగయ్య రెడ్డిగారు, డి. మునికన్నయ్యగారు, వేమన వెంకటచలము నాయుడుగారు, గోసు కృష్ణారెడ్డిగారు, సూడవల్లి రామబ్రహ్మముగారు, కే. వెంకట్రామానాయుడుగారు, మున్నగు నాయకులు వత్తురు.

నెల్లూరు మండల ముఖ్య రైతుప్రముఖులుగూడ యరుదెంతురు.

అందరును విచ్చేయు ప్రార్థితులు.

# విమర్శలు.

టిక్కనజయంతి.

టిక్కనవర్థంతి నెల్లూరు ప్రోగ్రెసివ్ యూనియన్‌వారు మార్చినెలలో ప్రధాన మంత్రి పుంగవులగు బొబ్బిలిరాజాగారి అధ్యక్షతక్రింద జరుపనున్నట్లు తెలియుచున్నది. ప్రపంచమంతయు జమీందారులపై నేవగింపు గలిగియుండు యీదినములలో వర్తమాన సమాజమువారి యభిరుచి మాత్రము వక్రమార్గమున చరించుట వారలకు హితకరముగాదు. ఒకనాడు సరస్వతోపాసకులై కవులకు, పండితులకు ఆశ్రయమిచ్చి మాతృదేవతను పూజించిన జమీందారులు, నేడు పరమాత్మ పూజాసేవ పరాయణులచే విధిక్కృతమని తలంచు నేటి ఉపవాస దినములలో పండుగనాటి కలలుగని జమీందారుల పూజించుట "టిక్కనవంటి" మహామహుని వర్థంతికి తగనిపని యేమోనని మాయూహ. కాని సదస్సులకు నాలుక రుచిలోపించినను సామాజికులకు సూటపరహారులకు లోటుండదనుకొనెదము.

కోఆపరేటివ్ బ్యాంకి యెన్నికలు.

నెల్లూరు కోఆపరేటివ్ బ్యాంకి అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికలు ఈ నెల 21 తేదిన జరుగనున్నవి. జిల్లాబోర్డు ఎన్నికలలోని ఉహ్వెరుచిని పోగొట్ట వెంటనే యీయెన్నికలు సంప్రాప్తమైనవి. కాని యీ విషయమున మాకలము యథార్థమును లిఖించిన మిత్రకోటికి సైతము వెలిబడెదమేమో? కాని వ్యక్తిద్వేషములేక యథార్థముల విమర్శించినపుడు మాలేఖిని క్షమించుటయే సముచితము. యీయెన్నికలలో సైతము ముఖ్యముగా గమనించవలసిన విషయములుకొన్ని గలవు. ప్రపంచవాసనలు గిట్టనివారిని పరిహరించవలెను. వడ్డీబ్యాంకులలో సంకుచితాభిప్రాయముల కలవాటు పడినవారు తామే విరమించుకొనవలెను. బ్యాంకిధనము చెడనివిధమున విశాలభావమున ప్రజాభ్యుదయమునకు వినియోగించి నేటి "కుట్లబొంతల" వలెనుండి క్రుంగిపోవుటకు సిద్ధముగనున్న దేశాభ్యుదయ పునాదులగు రయితు కుటుంబముల నుద్ధరించుటను అహర్నిశములు పాటుబడ, విరతి, శక్తిసామర్థ్యములు గల వారినే యెన్నుకొనుట డైరెక్టరుల విధ్యుక్తము.

జిల్లాబోర్డు యెన్నికలయందు కాలు పెట్టిన అభాగ్యురాలగు స్వార్థదేవతకిట నిలువనీడ లేకుండుగాక. వెనుకటికంటె నేటియెన్నికలయందు ప్రజలు జూపుచున్న యాతురత నూతనారుణకాంతుల యభిరుచులే!

జిల్లాబోర్డు యెన్నికలు.

నేటిపతనమునకు హేతువు హ్రస్వదృష్టులకు అగోచరమగుట సహజమే! వత్తిలో చమురు అయిపోవునపుడు దీపము గప్పుమని ఒకమాటు పెద్ద కాంతినిచ్చి చల్లారుట సహజము. అట్లేజమీందారుల పతనము క్షణముల పైనున్నపుడు నేటితాత్కాలిక విజయములుగూడ దానినే అనుగమించును. గవర్నమెంటునకును, కాంగ్రెసునకు రాజీ నడచిన మరునిమిషముననే జమీందారుల నిరంకుశతకు పాడి గట్టవలసియుండును. ఈ మహాభ్యుదయము హూర్తము దినములలోనో, క్షణములలోనో, రాకతప్పదు. యింతలోపలనే కార్యసాధకు డెవ్వడును నిరుత్సాహము నొందరు. స్వార్థపరులు తమకుత్తుకలకు యురిత్రాళ్ళు తామే బిగించుకొనుచున్నారు.

చండాలపు కడుపుకొరకు నీచమార్గములకంటె అన్యాయముగా ప్రవర్తించిన అధమ మానవుల ప్రజలు వెంటనే గుర్తించకపోరు. పేదప్రజల కుత్తుకలు కోరికె యూరక్తమును అమ్ముకొని తాము జీవించుటకు వీరెవ్వరు? యిట్టివారిని నాగరిక ప్రపంచము బహిష్కరించును. యిట్టివారికే పంచమవాడలు కాళీలగుచున్నవి. సనాతనులు భయపడ నవసరముండదు. స్వార్థపరతకు దాసులై పూజాపుష్పములతో మాతృదేవతను దర్శించ నెక్కిన ఆబాల వృద్ధులుగల దేశనౌకను సముద్రగర్భమున చేతులార ముంచిన మందభాగ్యుల నధఃపాతాళమున ద్రొక్కుటకు యీశ్వరుడు సప్రయత్నుడుగనే యున్నాడు. వ్యాధిని బుట్టించు రుచ్యపదార్థము తాత్కాలికముగ జిహ్వకు రుచినొసంగవచ్చునుగాని, మరునిమిషముననే ఆయువును క్రుంగదీయు దృశ్యము గర్భనిర్భేద్యముగా చూడక తప్పదు. పదునాలుగు లక్షల జిల్లా ప్రజల స్వామ్యమును స్వార్థమునకై పరులకు ధారబోసి పాపరాసిని పంచుకొనుటలో పోటీపందెముల గెలిచిన మాసోదరుల నొకమాటు పేదవారల రక్తాశ్రువులతో నీరాజనము లిచ్చుచు శరీరముతో విడిబడ్డ చైతన్యముబోలె స్వకుటుంబమును సైతము ధిక్కరించి ఓటమినెరిగియు అపరిచితమున కలుపుకొనుటకు సందేహించు న్యాయ పక్షమునకు తన సమ్మతినిచ్చి యశోదీపము వెలిగించి కంటకారణ్యమధ్య చందనతరువుబోలె స్వాతంత్ర్యభావ వాసనల గుప్పించిన రెడ్డియువకునికిని, తక్కుంగల ప్రజా పక్షీయులకును, ధన్యవాదముల నర్పించుచు, యీ పతన హేతువును గుర్తించి "ఓటమి విజయ సూచకము"నుధర్మోక్తితో భావిరంగమునకు మూకుటకు నడుములు బిగించిన మా యువక నాయకుల కొక్కమాటు విజయ గీతముల బాడుచు విరమించుచున్నాము.

"తనిసిరే వేల్పులుదధిర-త్నములచేత
వెఱచిరే ఘోరకాకోలవిషముచేత
విడిచిరేయత్నమమృతంబు-బొడముదనుక
నిశ్చితార్థంబు విడువరు-నిపుణమతులు."

# జిల్లాబోర్డు యెన్నికలు ప్రజావిద్రోహము.

—(o)—

ప్రజాపక్షమునకు నైతిక విజయము

## ప్రజాఘోష: సభ్యులపరిమిత జ్ఞానము.

—(o)—

నెల్లూరు. ఫిబ్రవరి 10 తేది

నిన్నటిదినముదయము 11 గంటలకు జిల్లాబోర్డు అధ్యక్షుని యెన్నిక నెల్లూరునందలి స్థానిక సంస్థల కార్యాలయమున జరిగెను. 10-30 గంటలకు సభ్యులందరు తమతమస్థానము లలంకరించినవారైయుండిరి. సభ్యులు సభా భవనమునకు వెళ్ళునప్పుడు తోోవ యందంతటను జమీన్ రైతులును, రైత్వారీ రైతులును బారులు దీరి నిలిచియుండిరి. రెండు హస్తములను ముకుళించి "ప్రజలకు ద్రోహముచేయకుడు" అని ప్రార్థించుచుండిరి. కుమార రాజాగారి పరిపాలనా వైఖరిను వివరించు కర పత్రములగూడ పంచిపెట్టుచుండిరి. సభా భవనావరణ మంతయు జన సమూహముచే కోలాహలముగనుండెను. ఇసుకవేసిన రాలనంతటి ప్రజాసంతతిచే వీధులన్నియుగూడ క్రిక్కిరిసియుండెను. మండల మందలి ప్రజాశక్తియంతయు మూర్తీభవించినదాయను నట్లు మద్యరహ్యములు ప్రజాపక్షవిజయమును గోరుచుండెను. కాని తమకీట్లు దీపికొని సభ్యత్వము నార్జించిన మహానుభావులు "ఐశ్వర్యము"నకు దాసులైరెమ్మతాము మరచుటయేగాక తమ్మెన్నుకొన్న ప్రజాతత్వమునుగూడ మరచిపోయి లోలోపల స్వార్థనిరతులైయుండిరని నాయెరుగరు. సభ్యుల హృదయ గహ్వరమునందుగూడ ధర్మాధర్మములు సంకుల సమరమును సాగించుచుండెనని మాత్రము వారి ముఖావలోకనమొనర్చినవారికివిదితమగుచుండెను. కాని తాత్కాలికముగ మామూలననుసరించి యధర్మమే జయించెను.

11 గంటలకు సరిగ కలెక్టరు శ్రీయుత. సి. హెచ్. మాస్టరుమనుగారు సభాభవనమును ప్రవేశించి సభాధ్యక్షతను స్వీకరించిరి. పిదప సభ్యులందరును రాజభక్తి (వెంకటగిరివారికికాదు) ప్రమాణమును చేసిన పిదప అధ్యక్షుని ఎన్నికలు జరిగెను. కుమారరాజాగారిని శ్రీయుతులు యూహ్యలీసాహెబుగారు ప్రతిపాదించిరి. రావితమపతినాయుడుగారు బలపరచిరి. ప్రజాపక్షాభ్యర్థి శ్రీయుతులు నెల్లటి వెంకట సుబ్బారెడ్డిగారిని దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డిగారు ప్రతిపాదించిరి, అడపాల,వెంకటకృష్ణారెడ్డిగారు బల పరచిరి. పిదప ఓట్లు బ్యాలటుమీద తీసికొన బడెను. రాజాగారికి 33 ఓట్లును, రెడ్డిగారికి 17 ఓట్లును వచ్చుటచే రాజాగారెన్నుకొనబడిరి. సభ్యులు ప్రజావిద్రోహ మొనర్చిరను ఘోష ప్రజాసంతతి యందు ప్రాకిపోయెను. రాజాగారెన్నికవర్త రబ్బరుతిత్తులను బుయ్, బుయ్, మనిపించిరి. ఒకకారులో రాజాగారికొక్కట్లు, కాసాపిల్లకాయలు 5,6 గురుచేరి రాజాగారికిజైయని వీధులంతయు మూరేగిరి.

పిదప మధ్యాహ్నము జరిగినఉపాధ్యక్షుని యెన్నికలలో పొణకా గోవిందరెడ్డిగా రేకగ్రీవముగ నాపదవి కెన్నుకొనబడిరి. ప్రజాపక్షమునకు గలిగిన నైతికవిజయమునకు సంతసించుచు తమకృషినిద్విగుణీకృతోత్సాహముతో సాగించుటకు ప్రజాపక్షమువారు నిశ్చయించిరి.

### నాయకుల ఆగమనము.

“మాగురువు, మాబంధువు, మా దేవత, మాహితుండు” అన్నట్లుగా మాకష్టసుఖముల బంచుకొని అనుభవించు రంగనాయకులుగారేకాక, మరొకవేదికనుండి కాలాంతరేణామా క్షేమముల నాకాంక్షించుటకు జనుదెంచిన పాములపాటి వెంకట కృష్ణయ్య చౌదరిగారును, నిరుత్తని జమీన్ రైతుద్యమము జనింపజేసినవారిలో నొకరై విద్యార్థి దశయందే రైతు సేవయం దత్యంతాసక్తిచే ఆంధ్రరాష్ట్ర రైతు సంఘమున తానొక కార్యదర్శిగా పనిచేయుచు నాయుడుగారి సందేశమును గొనివచ్చిన ఘనుమూరు సుందరనరసులుగారును మరి కొందరును విచ్చేసి జిల్లాబోర్డు అధ్యక్ష పదవిని ప్రజాపక్షమునకు అలింగనంబొనర్పింప ప్రయత్నించినందులకు వారికృషికి ధన్యావాదములు.

## ఇదేమివింత?

| | | |
|---|---|---|
| “షం. పా. స్టే. లో కొట్లాట హాడావిడిలో మనిషున్నలోనుండి పోయినవోట్లు” అన్న బాపతుజమ | | రు 500 |
| స్వంతమనిషున్నలోనుండి జమ | | 2 |
| నాయుడుగారి పాత బాకీ చెల్లించిన అసలు ఫాయిదాలు తే 15-1-1933 ది ... ... | | రు 502 |
| కుల్లు | రు 502 | రు 502 |

(6-వ పేజీ కొరవ)

అట్లనే జరిగింది యిక్కడగూడా తాలూకానాయకుల చేతికిచ్చినారు వారి వారి మోయన; దానినివారు స్వంతము వలెనే జూచుకొని, దుబారాచేయక విశేష భాగంబునిగిల్చి స్వప్రజలకు ఉపయోగించినారు. అక్కడ జరిగింది ప్రాకే కాబట్టి ఫలితమేమో జయమే కలిగింది.

ఈకాలంలోగూడ వ్రతాలవల్లపనులు జరుగుతున్నవంటే యిప్పుడు విజృంభించియున్న సనాతనధర్మపరాయణులు సంతోషించవలసియే వున్నది.

### గూడూరు తాలూకాబోర్డు అధ్యక్షుడు.

ఈ నెల తే 17 ది గూడూరు తాలూకాబోర్డు అధ్యక్ష యెన్నికలు జరిగినవి. ఏకగ్రీవముగ పెనుబోలు వెంకటాద్రిరెడ్డిగారిని అధ్యక్షునుగా నెన్నుకొనిరి.

## వెంకటగిరి ఏజంటును నిలుపుదల.

వెంకటగిరి తాలూకాలో మాపత్రికకు చందాదారులచేర్చుటకును, చందాలు వసూలుచేయుటకును, ఏర్పాటుచేసియుండిన చావలపల్లివాస్తవ్యులు కలిమిలి వెంకటరమణయ్యను 28—1—1933 తేదినుండి నిలుపుదల చేసితిమి. గాన యికమీదట చందాలు వారికరంగా చెల్లించకూడదు. యిదివరకు చెల్లించినవారు మాకుతెలుపవలెను.

వ్యవహార్త
జమీందారీరైతు.
నెల్లూరు.

జమీందారీరైతు

౧౮-౨-౩౩ శనివారము

# విజయమే!

జిల్లాబోర్డు అధ్యక్ష పీఠమునకు యెన్నికలు ముగిసినవి. మండలమూర్ధాభిషిక్తము కుమారరాజాగారికే గావింపబడినది. కాని తెరమరుగున ప్రదర్శింపబడిన నాటకమును కనులారగాంచిన వారలెవ్వరును యియ్యది జమీందారీపక్షమునకు విజయమని తలంపజాలరు. గత పదిమాసములుగ కుమారరాజాగారును వారిమిత్రులు శెట్టిగారును, తదేక దీక్షతోగావించిన విశ్వ ప్రయత్నములవలనను, ఐశ్వర్యాధికారబలములవలనను తుద కధ్యక్ష పీఠమెక్క-గలిగినను ప్రజాపక్షమునకు నైతిక విజయముగలిగినదనుట నిర్వివాదాంశము.

ఎన్నికలముందు సర్కి-లువిభజనములందు ప్రజలకు తీరని యపకారము జరిగినది. కుమారరాజాగారు తమకుండిన పలుకుబడి నుపయోగించి తమ యిచ్చవచ్చినట్లు సర్కి-లు విభజనముల గావించుకొనిరి. ఆచార వ్యవహారముల ధిక్క-రించియు, దూరాదూరముల నన్వేషింపకయు, ప్రజాభిప్రాయమును సరకుగొనకయు, సర్కి-లు విభజనము గావింపబడెను. రాజాగారికి పలుకుబడిలేని గ్రామములను చీల్చి యేసంబంధమునులేని తమయిచ్చానువర్తులు బహుసంఖ్యాకులుగల గ్రామముల కంట గట్టిరి. రాజాగారి కనుకూలముగాని చోట్ల యెన్నికదారులకు సరియగు పోలింగు స్టేషనులును లేకుండ జేసిరి. ఇందుకు సూళ్ళూరుపేటలో జరిపిన తంత్రములును, తదుపరి యెన్నికలకు ముందునాడు హైకోర్టువారు గావించిన యుత్తరువులేని దర్శనములు. మామూలుగ కూడలియందుండిన పోలింగుస్టేషనులను పార్టీ సౌకర్యార్థము మారుమూలలనున్న గ్రామములకు మార్పించిరి. కొన్నిచోట్ల ఓటర్లు పది యిరువది మైళ్ళుగూడ నడచివెళ్ళవలసివచ్చెను. దారి, డొంకలేని కారడవులలోనున్న పల్లెలకు పోలింగులను మార్పించి ప్రజాభిప్రాయప్రకటనమున కడ్డుకల్పించిరి. పిదప ఓటరు పట్టికలరచనమునందు న్యాయము కలుగలేదని చెన్నపురి హైకోర్టులోనున్న పిటీషనులను, అందలి తీర్మానములేని రూపించుచున్నయవి. విద్యావిహీనియు, ప్రజాహిత జీవనసంపర్కముగల ప్రదేశములందే ప్రజలకు గలిగిన యన్యాయమును సవరించుట సుసాధ్యము కాకపోయెనన్నచో తదితర ప్రదేశములందెట్లుండునో యూహింపవచ్చును. ఎన్నికలు జరుగుటకు మూడునాళ్ళకు మున్ముందు యెన్నికలను వాయిదావేయించుటయు, నానార్థమండలమందలి పలుతావులకు తెలియక ఓటర్లు పోలింగు ప్రదేశమువెళ్ళి మరలివచ్చుటయు గూడ జరిగెను. ఆనాడు గలిగిన యాశాభంగ మనేకమందికి నిరుత్సాహమును బుట్టించి తదుపరి జరిగిన యెన్నికలనాడు విశ్వాసములేక పోలింగు స్టేషనులకే వెళ్ళకమానిరి.

రాజాగారికిఓట్లునివ్వము అని చెప్పిన జమీరైతులు విపరీతముగ క్రూరత్వమును ననుభవింప వలసివచ్చెను. జమీందారుల ధనబలమును, అధికారబలమును, యెదుర్కొనుట సామాన్య విషయముగాదు. సంస్థానమువారి యుద్యోగ గణమంతయు గ్రామములపై దండువిడిసి ఓట్ల సంపాదనమునందు రావణ ప్రభుత్వమును ప్రవేశపెట్టి, సామ, దాన, భేద, దండోపాయములను ప్రయోగించి పల్లెలనల్లకల్లోలము గావించిరి. యెన్నికలుముగిసిన పిదప ప్రత్యర్థివర్గము న్యాయమైన ప్రచారము సల్పుట కనువుగాకుండునట్లు లోబడిన సభ్యులనందరిని నెల్లూరుకోటలో సురక్షితమొనర్చిరి. అధ్యక్ష వరణమునకు మున్ముందుగ సభ్యుల జాతేమున్నను వీలుగాకుండ కోటకాపలాగాచిరి. తుదకు తమకు గల మైశ్వర్యమును చవిజూపి రయితు పక్షమువారి పత్రికలనుగూడ వారికంటబడకుండ జేసిరి. పరపక్షమున విభేదములగల్పించిరి, లేనిపోని యపోహాలబుట్టించి వీరోచితముగాని సంగ్రామ పద్ధతులనుగూడ నవలంబించి యుండిరి.

పరోక్షమున జరిగిన నాటకయుదంతము కాలమే ప్రపంచమునకెరుక పరుపగలదు. ఉన్నతస్థానముల నాక్రమించిన పెద్దమనుష్యులుతమ పలుకుబడిని రాజాగారి పక్షమున వినియోగించిరి. రాజాగారి తాబేదార్లే స్థానికసంస్థలందు యెనమండ్రుగురు సభ్యులు గలరన్న రాజాగారవలంబించిన యవినీతి కరములగు రాజకీయ పద్ధతులు వివరింప నవసరములేదు.

ప్రజాభిభుక్తములను రక్షించుటకు మండలమందు సక్రమ పద్ధతులపై నాధారపడిన రాజకీయ పక్షమొండునులేదు. ఎన్నికలనుముందు ప్రజాపక్షమున చాలినంత ప్రచారమును జరుగలేదు. రాజాగారికి ప్రత్యర్థి పక్షమును నిర్మాణమొనర్చు యాపత్తుసూత్రములపై యెన్నికలయందు పోటీలు జరుగలేదు. ఇందుకు తోడుగ వ్యక్తిగతాభిప్రాయ భేదములు పర

పశుపీడనమొనర్చునది. ఇట్టి పరిస్థితులందు గూడ సర్వజ్ఞుని పరిపాలనా పద్ధతిని సహింపని వారిబలమెంత యున్నసరియు నిర్వహించుటకే పోటీనిర్ణయింపబడినది. మొట్టమొదటి వ్యక్తిగతముగ దాక్షిణ్యమును లేని సభ్యులు పరుసేమున్నది రాజాగారికివిరుద్ధముగ వోటుచేసిరనినచో యియ్యది ప్రజాపక్షమునకు విజయముగాక మరేమి? రాజాగారి తాబేదార్ల సంఖ్యయు, పక్షపాతబుద్ధి కారకులనుబోబడినవారి సంఖ్యయు లెక్కవేసిచూచినచో రాజాగారుపరాజితులైరనియే ధృఢముగ నుడువవచ్చును. యెన్నికలనాడాస్థలమున సమావేశమైన ప్రజాసమూహము రాజాగారి విజయము నెడలగనుపఱచిన విముఖభావమే రాజాగారి పరాజయమును చాటుచున్నయది. జమీందారీపరిపాలనముపట్ల మండలానీకమున నుద్భవించిన నిరసనభావమును, ప్రజాభినిరతికిగల సాముదాయబలములను, లెక్క-గొన్న ప్రజాపక్షమునకు విజయమే గల్గెనని నుడువకతప్పదు.

## మరువజాలము.

వెంకటగిరి జమీందారునను మోపూరు వగైరా గ్రామాదులకును సుమారు 2సం॥ ముందుకలిగియున్న తకరారు నేటికి కొంత వరకు పరిష్కారమైనందుకు రైతులకును, అట్టిపరిష్కారమునకు ఉదార హృదయముతో ఒప్పుకొన్న కుమార రాజాగారికిని మాయభినందనములు. కొండలను గ్రామకంచలతోపాటు కొండక్రింద గ్రామములవారు మేపుకొనుచుండిన విషయమును గుర్తించినందులకు రయితుల శాశ్వత కృతజ్ఞతకు శ్రీరాజాగారు పాత్రులు. ఇట్టి పరిష్కారము యిదివరకే జరుగవలసి యుండినను అనవసరమైన అభ్యంతరములు కలుగుటవలన విశేష కాలయాపన జరిగి మన స్పర్ధలుపెరిగి మండలాధికారులు మరొకసారి [illegible] కలిగించుకొనుయవసరము [illegible] కట్టకడకు కొంత శాంతి యేర్పడినదికాని, దీనికంతకును మూలకారణమైన రయితులు యిబ్బందుల తొలగునంతవరకును శాశ్వతసామరస్యము కుదరదేమో యని మాభయము. ఒకప్రక్క రాజాగారితాబేదారులకును,రయితులకును,క్రిమినల్ కేసులు జరుగుచుండుటయు, ప్రముఖులైన రయితునాయకుడగు గోవిందరెడ్డిగారిపై లోకల్ డిక్రీలను ట్రాన్స్ఫరు చేసుకొని అరెస్టు వారంటుల జెట్టిచుటయు, సాక్కు-లేని ల్యాండు సెస్సును రెండవ చూలపై వసూలు చేసుకొనుటయు, రయితు సంఘమున చేరరాదనియు, రయితు ప్రద్యమమునకు మూలాల కందకులు కలికినేని సాదరుల మాడరాదనియు, రయితు అభిమానులగు న్యాయవాదుల సలహాల పొందరాదని చెప్పుటయు, రెమిషనుయిచ్చినచో నోట్లపై సందలకొలది దావాలుయిచ్చి నుచ్చే యుచుండుటయు, మండలాధికారులకు తమ కష్టముల నివేదింపరాదనియు, మొదలగు అక్రమ అగౌరవమైన సూచనలను జమీందారుగారి అనుచరులు చేయుచుండుట శాంతికి భంగకరములని తలచెదము.

ఇట్టి విపరీత పరిస్థితులలో కలెక్టరుగారును, జిల్లాసూపరింటెండెంటు గారును చూపిన పట్టుదలయు, న్యాయ విచక్షణయు, ఓర్పును, ప్రశంసింప తగియున్నది. ఇన్నాళ్ళనుండి పరిష్కారముకాని వివాదములు నేడు పరిష్కారముచేయబూనినందుకు వీరిన్యాయదృష్టియు,పట్టుదలయుముఖ్యకారణములు. ఈసందర్భము రయితులకును జమీందారులకును సామరస్యమును కుదుర్చుటకై, స్పెషల్ యిన్స్పెక్టరుగ నియమింపబడిన శ్రీ వా సు దే వ నా యుడుగారు చేసిన కృషి మరువజాలము. నిరాడంబరముగ రయితుల కష్టసుఖములను కనుకొనుట యందును, పరిస్థితులను వున్నది యున్నట్టు అధికారులకు యెరింగించుటయందును, వీరుచూపిన ధైర్యమునకు, స్వార్థత్యాగమునకు రయితులు సంతసింపగలరు. ప్రభుత్వోద్యోగుల కోపదృష్టులతో ప్రారంభమైన వెంకటగిరి రయితు ప్రద్యమము, నేడు వారికనుసన్నలమెలగుట రయితుల యదృష్టము. ఈ పట్టున ప్రభుత్వాధికారులు చూపుచున్న న్యాయ విచక్షణ మరువజాలము.

## ఈకాగితాల కట్టెవరిదండీ?

నేను యీమధ్య పల్లెకి స్వంతపనిమీదవెళ్ళి మరలి రావడంలో మోటారుబస్సుకొరకు రోడ్డులో కాచుకొనియుండగా ఒకపసులకాపరి పిల్లవాడు కాకితాల కట్టతెచ్చి నాచేతికిచ్చి "యీకట్ట దారిలో దొరికింది యిందేముందో నాకేండకాలో" అన్నాడు. అకట్ట విప్పాను. దానిలో చాలా చెదపట్టిన కాకితాలున్నాయి. అందులో కొన్ని చెక్కలు, కొన్ని యింకితో వ్రాయబడియున్నవి. యిందులో ఒక కాకితము చివరన 5 చేది కర్చు మొత్తం రు. 16000 లుకనపడింది. యిదిగాక మరొక కాకితంలో కర్చు పద్దులువ్రాయబడ్డాయి. ఆవివరాలు యీక్రింద వ్రాశాను. వీటినిబట్టి యీకాకితాలెవరివో గుర్తించి యీక్రింది అడ్రసుకు తెలిపితే యీకట్టంతా పోస్టుద్వారా పంపుతాను.

2 పేజి.

| | |
|---|---|
| [illegible] | రు. 13550 |
| ఎలక్షన్ ఆఫీసరు చెడిపోవునట్లు చేయుటకు ప్రయివటుగా యిచ్చినది. ... | 300 |
| కొ. తో. పో. స్టేషనులో ఎలక్షన్ ఆఫీసరుకి పనిచేయు యేజంటుకు [illegible] వహించడానికి యిచ్చినది ... | 150 |
| క. పే. లో ఎలక్షను ఆఫీసరు యేజంటుకు యిచ్చినది ... ... | 500 |
| వం. లో నా. గారి యేజంటుకు | 500 |
| శ్రీ. రెడ్డి, బ. శెట్టిగార్ల పనుపున ముల్లో బండిల్లో వేసిన సంచుల్లో జారిపోయిన సంచి 1-కి ... ... | 500 |
| వం. పో. స్టే. లో [illegible] పెట్టెలో మనిషిపుస్తలోనుండి జారిపోయిన నోట్లు ... ... ... | 500 |
| కల్లు | రు. 16000. |

(క్రింది యిటాంసు తెలియలేదు.)

ఇట్లు,
ఒక పాంథుడు,
C/of జమీందారీ రైతుపత్రిక
నెల్లూరు.

## తేదిమారినది.

నెల్లూరుజిల్లా జమీందారీరైతు మహాసభ.

తే 26—2—1933 ది జరుగదు.

సభజరుగు తేది ముందు తెలుపబడును.

[illegible]

B. R—5

ఈకాలమున ప్రతివారికిని అధిక సంభోగాదుల చేతను సుఖరోగములు క్రిములచేతను మేహావృద్ధిపొంది రక్తము చెడి స్త్రీసౌఖ్యము అనుభవింప జాలకున్నారు. అట్టివారు యీ ఔషధ సేవనము 40 దినములు సేవించినచో క్షీణించిన సుఖవ్యాధులు, రోగము పోయి గొప్ప బలహీనులకైనను అపరిమిత వీర్య వృద్ధి కలిగి 50,60 సంవత్సరములు గల వృద్ధులను సహితము నవయువకులుగా చేయును నిర్వీర్యమైన శరీరమునకు యింతకంటె మందు వేరేదియు లేదనిమా 1,2 ప్రాతఃకాలములోనే విశదముగాగలదు. లేనియెడల మీసొమ్మును చెల్లింపు నుదరా యివ్వబడునని యింయమాలముగా ఖరారు చేయుచున్నాము. నిషా అలవాటు ఉన్నయెడల యీమందువలన తగ్గిపోవును. 40 రోజులకు సరిపోవుమందు రు5—0—0 వి. పి. ఖర్చు 0—6—0లు.

డాక్టరు రత్నం బ్రదర్సు, మెడికల్ హాల్, మారుటేరు, (కృష్ణాజిల్లా)

## జిల్లాబోర్డులో సువర్ణ పుష్పపూజ

—

హాలికుడు.

—

హిందువులు శుభమని ప్రతిదాన్ని పూజతో ప్రారంభిస్తారు. యుద్ధంమధ్యగూడా అర్జునుడు కష్టపడి సంపాదించుకొన్న పాశుపతాస్త్రాన్ని గూడా ప్రయోగించాలంటేముందురాత్రి ప్రార్థించడమో, కలగనటమో తప్పిందిగాదు. మొన్న జరిగిన జిల్లాబోర్డు అధ్యక్ష ఎన్నికలముందు భేతాళుని వంశోద్భవులై కుమారరాజాగారుసువర్ణపుష్పక పూజావ్రతాన్ని —డబ్బురు దగ్గరయోగంలో గూడా సుముహూర్తాలపెట్టి పురోహితుల ఆదేశానుసారంగా జరపాలనుకొన్నారు. మొన్నటి రాజాగారి జయానికి యిదే ఆశీస్సుల గురిపించినది. వ్రతమహాత్మ్యమే లేకున్న, ఆ సువర్ణమహాలక్ష్మి కటాక్ష వీక్షణాలే లేకున్న రాజాగారు గెలిచియేయుండరు. ఏకార్యానికి మునైనా ఏదోఒక దేవత నారాధించడం రాజాగారి యింట యెప్పుడూసాగుచునే వున్న ఒక ఆచారం. ఇక శుభలగ్నే, శుభతిథౌ జరిగిన వ్రతవిధానం వినండి.----

మొదట రాజాగారు లక్షువ్రతం చెయ్యాలనుకొన్నారు. తన చతురంగబలాన్ని దిక్కులంచుకు తరిమి గాలింపజేశారు. శత దళాలను యిస్తామనేవారేగాని సహస్రాలనుగూడా పేర్కొనలేరు. అందులో కాలం కాలిపోతున్నదిగా! దీనికితోడు యిప్పుడు తనుచెట్లను ఒలిచి యిస్తే రేపు రాజాగారు యిస్తారనే ధైర్యంలేక పోయె. కాబట్టి తిరిగినారయ్యా తిరిగినారు. తుదకు విసిగి తమయింటనుండే బంగారాన్నే పూజాపుష్పాలుగా చెయ్యాలనుకొన్నారు. ఇందుపురోహితులు చాలా సహాయపడినారు! గోవునివ్వలేకపోతే గోప్రతిమనియ్యమనే స్వాములు గదా బ్రాహ్మలూ-దీనిని సరిపెట్టినారు. మరీయింకొక భూదేవుడు సలభ వేల పత్రిమైనా చాలన్నారు. కొంతధైర్యంతో మరలా గవేషణ ప్రారంభించారు.

ఒకరాజపుత్రుడు యీమారుదక్షిణ దిక్కుకు పోయినాడు. శాస్త్రాలలో మాదిరి పేదరాజు పెద్దమ్మయింట్లో దిగకుండానే పనిప్రారంభించి నారు. తుదకు అల్లాడి అల్లాడి కులదేవత కృష్ణభగవానుడి దయవల్ల కావాల్సినపూజాపత్రిందొరికింది. ఇక నెల్లూరువచ్చి మహోపుదారంగా,స్వపక్ష కోలాహలంలో, ఆత్మీయుల ఆనందంలో, రాజాగారుతెచ్చిన పునీతపూజా మహార్ఘ గ్రహణదీక్షతో మూగిన అభిమానుల సందడిలో, నిష్టతో ప్రారంభించారు రాజాగారు. ఆదిదేవుడే భక్తిఅనే లంచానికి లోబడుతుంటే చిల్లరదేవతలు యీమహాపుష్పవ్రతానికి లొంగరా మరి!

మాపూర్వుల్లో మునుపు శివుడికి లక్షపత్రిపూజ జరుగుతుంటె పత్రినంతా దేవుడివాత ఒకదుపెట్టలేక మంత్రాలమధ్య యాభైమంది ఏరి విస్తరలో పెట్టితే దేవుడి నెత్తినవేసేవారు.

(దీనికొరవ 3-వ పేజీలోచూడుడు.)

# మునిసిపల్ సమావేశము.

చట్టవిరుద్ధము, అవినీతికరములగు తీర్మానములు గావించుట-కంట్రాక్టరులకు దాసోహ మొనర్చుట

పౌరులునిద్రనుండి మేల్కొ-నవలయును.

మునిసిపాలిటీవారి పాలనావిధానము సామాన్య జనులకు తెలియుట బహుకష్టము. అది యేదీ పండువలె పైకంతయో సౌమ్యముగ నుండును. కాని బ్రద్దలుకొట్టి పరిశీలనకు గడంగిన పురుగులు బయల్వెడలును. చట్టవిరుద్ధములగు తీర్మానములను గావించుటకు వెనుదీయరు. ప్రజారోగ్యమునకన్న వ్యక్తులను తృప్తిపరచుటయే ప్రాధాన్యమందురు. స్థానిక సంస్థలకు చేరు పురుగులగు కంట్రాక్టర్ల విషయములలో అవి నీతికరములగు తీర్మానములు గావించుటలో ప్రజాభిప్రాయమునకు వెరవక కంట్రాక్టుదారులకు దాసోహమందురు. ఈ విషయములు తే 11-2-33 దీ యాహ్యలి సాహెబుల వారధ్యక్షత క్రింద జరిగిన సమావేశములోని కొన్ని విషయములు గమనించిన చేట తెల్లమౌగును.

## పాయిఖానాదొడ్ల రిపేరు బిల్లు.

తే 11-10-32 దీ 13 ఫాయిఖానాదొడ్లను రు 200 లకు డిపార్టుమెంటు ద్వారా రిపేరు చేయించవలయునని తీర్మానముగావింపబడెను. 11 దొడ్లను రు 197-8-0 లకు టి. పాద్దారేష్వరెడ్డిగారికి కంట్రాక్టు నిచ్చి చేయబడెనని బిల్లు కవున్సిలుకు పంపబడెను. రిపేరు మునిసిపాలిటీ పాతరేకులు సామానులతో చేయబడెననియు, అందుచే రు 197-8-0 లకు వివరములు, వోచర్లు యిచ్చుటకు వీలులేదనియు యింజనీరుగారు బిల్లులో మొదట రిమార్కులు వ్రాసి పంపిరి. తరువాత ఆక్షేపణ రాగా తప్పిన్లు వోచర్లు బయటికి వచ్చెనట.

డిపార్టుమెంటల్ గా చేయవలెనని తీర్మానముండగా యింజనీరుగారు కంట్రాక్టు కిచ్చి చేయించుట అక్రమమనియు, మునిసిపాలిటీ పాతవస్తువులనే వుపయోగించి రు 197-8-0 లకు బిల్లు నమ్ముట ఆశ్చర్యముగ నున్నదనియు, వివరములు తెల్పుటకు వీలులేదని మొదట తెల్పబడి ఆక్షేపణ చేయబడిన తర్వాత వివరములు వోచర్లు బయటవచ్చుట నమ్మరానిదనియు, అందుచే బిల్లును ప్యాసు చేయకూడదనియు శ్రీయుత ముంగమూరు విశ్వనాధరావుగారు సంభీరముగ నెదుర్కొ-నిరి. చేర్మనుగారు తబ్బిబ్బులుపడి కడకు యీరికార్డును తాముచూడలేదనియు, అందుచే యీవిషయమును మరు మీటింగునకు నిలుపవలయుననియు, కోరగా సభవారు సమ్మతించిరి.

## బండ్లదొడ్డి వేలమును రద్దుపరచుట

1933-34 సం॥ నకు బండ్లదొడ్డి వేలము పెట్టబడి యిస్మాయిలు ఖాన్ సాహెబుగారికి యివ్వబడెను. తర్వాత బండ్లదొడ్డికి అవలి ప్రవేశములలో నెక్కడను రుసుమును వసూలుచేయకూడదను విషయము తనకు తెలియక ఎలములో బండ్లదొడ్డిని తీసుకొని నాననియు, అందుచే తనకంట్రాక్టును రద్దుపరచవలెననియు, యిస్మాయిలుఖాన్ గారు కవున్సిలువారిని కోరిరి. వైసుచేర్మనుగారు తాను వేలము సమయమున పైవిషయమును వేలముపాటదార్లకు స్పష్టముగ తెల్పియుంటి ననియు అవసరమ్మునకు లోబడియే పాటలుపెట్టబడి కంట్రాక్టు తీసుకొనబడెననియు చెప్పిరి. కాని ఆత్మగౌరవము లేని కవున్సిలువారు ఎలమును రద్దుపరచి పునః ఎలముపెట్టవలయునని అవినీతికరమగు తీర్మానముగావించిరి.

## పిండిమరకువుత్తర్వు

రొక్కైల కాలీసాసాహెబుగారు సంతపేటలో తనస్వగృహమందు 6 గుఱ్ఱముల పవరుగల పిండిమరను నిర్మించుటకు వుత్తర్వు కోరగా నె 1098 రు P. H. తే 16-6-31 దీ గల గవర్నమెంటువారి ఆర్డరు ప్రకారం వుత్తర్వునివ్వకూడదని ప్రజారోగ్య సంరక్షణకు బాధ్యులైన హెల్తుఆఫీసరుగారు ఆక్షేపించగా, ప్రజారోగ్యమునకన్న వ్యక్తులను తృప్తిపరచుటయే ప్రాధాన్యమని చట్టవిరుద్ధముగ వుత్తర్వు నిచ్చునటుల కవున్సిలువారు తీర్మానించిరి.

## కంట్రాక్టరు ఆదాయస్టేటుమెంటు.

1932-33 సం॥ నకు లైసెన్సు మొత్తమును నిర్ణయించుటకుగాను సంతపేట ప్రివేటు మార్కెటు స్వంతదారు 31-32 సం॥ నకు మార్కెటు వల్ల ఆదాయము రు 1082-1-0 లని తెల్పు స్టేటుమెంటును దాఖలుచేసిరి. స్టేటుమెంటు సరియైనది కాదనియు లెఖలను కవున్సిలులో హాజరుపెట్టిన అందలి అక్రమములను జూపెదననియు విశ్వనాధరావుగారు వాదించిరి. చేర్మనులవారు తాను పరీక్షించి సరియైనదని కనుగొంటిననియు, లెఖలను కవున్సిలుకు చూప నిరాకరించుచున్నాననియు జవాబిచ్చిరి. దీర్ఘవాదోపవాదములు జరిగి, వోటుకు పెట్టబడి స్టేటుమెంటు అంగీకరింపబడెనని తీర్మానింపబడెను.

ఒక విలేఖరి

# శిశిరశోభ.

తే- గీ- పంటచాలుల పావడ పరిఢవిల్ల
ఫలితకేదారసంవ్యాన ప్రభలు నిగుడ
పాముపు గుబ్బలి ప్రొద్దను పొట్టిరోల
సుదతులక్ష్మి విలాసిని యొప్పువారె. ౧

తే- గీ- చీకటుల్ దాగు పొగడలేకొట్టుమీద
కాలరజకుండు నీహార చేలమార్చె
కోకిలాంగన పుష్పికలను గురుతుపరచె
మల్లెముద్దియ ముత్తెంపు మాలగూర్చె. ౨

తే- గీ- తీవవేల్పులు మాధవు తెన్నుగోరి
పత్రవసనంబులను వీడ్చి పరువమెసఁగ
రేయి జయునలో తానముల్ చేయుచుండ
గాలికృష్ణుండు చీరలఁ గవ్వుకొనియె. 3

తే- గీ- లలిత నీహార వసనంబు రాణగట్టి
చివురు పగడాలచెకట్లు చెలఁగుచుండ
మొగ్గ ముత్తెంపు పేరులు మురువుఁజూప
రమ్య వనలక్ష్మి వైఖరిని రాణఁగోరె. ౪

తే- గీ- పచ్చచేమంతి పూవులఁ బరగు సొగసు
చదువుచుండెడి కోయిల జాణతనము
మలయగిరి కేగు పవనుని మాంద్యగుణము
శిశిర సమయానఁ జిత్తంబుఁ జెదరఁజేసె ౫

వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి,
కస్తూరీదేవి విద్యాలయము,
నెల్లూరు.

త్రిలిఙ్గ

మత, సాంఘిక, ఆర్థిక, రాజకీయ పారిశ్రామిక విషయముల నిష్పక్షపాతముగ చర్చించు వార పత్రిక. సంవత్సర చందా రూ 2½/- మాత్రము. నమూనాకై క్రింది చిరునామాకు వ్రాసి తెప్పించుకొనుడు.

మేనేజరు 'త్రిలిఙ్గ' 323, హైకోర్టు,
తండియార్పేట, మద్రాసు.

నకిలు మందులను చూచి మోసపోకుడు

అమృతాంజనము డిపోవారి

# తామర తైలము.

డబ్బీ 0—6—0 12 కి 3—8—0

రాజారాణీ గుఱుతుగల తామరతైలము కొన్ని నాకములగు చాలమూలికలతో తయారుచేయుబడి 40 సం॥ నుండి ప్రఖ్యాతిగాంచినది. పెక్కేండ్ల నుండియున్న తామర, సిబ్బ, పసుగగజ్జి, కోర్కి, పొడలు, మొదలగు వానిని రెండే పూటలతో నిర్మూలముచేసి చర్మమును శుభ్రపరచును. దీనిని చర్మముపై రాచిన మంటయుండదు. చర్మము నలుపెక్కదు, పుండుపడదు.

అమృతాంజనండిపో, బొంబాయి, మద్రాసు

స్టాకిస్టులు:- 1. స్పెన్సరుకంపెని మద్రాసు
2. ఎ. బి. ఘంటకు, మద్రాసు
3. జె. యం. షెత్, మద్రాసు

## ఉపాసనా పరిభాషము.

మీ భవిష్యత్తులోని ప్రశ్నలకు దివ్యదృష్టివలన స్పష్టమైన సమాధానములను వ్రాసి వి.పి. పోస్టుద్వారా మీకు పంపుదుము. 6 ప్రశ్నలకు రూ॥ 1-4-0. 12 ప్రశ్నలకు రూ॥ 2-4-0.

విగ్రహారాధనలయొక్కయు, పరకాలలయొక్కయు, శేష నాగస్థలముల యొక్కయు స్థానములను తెలుపుచున్న వాస్తుయొక్క నిజాంతములయందు; అరణ్య, వాస్తు. భూగర్భవిద్య జల పరిశోధన విశారదుల లోనము అన్నిటో కేవో పరిశోధించి చూచి మండితేనటో వాటి కాంతర్గత విధుల వెలువలకు పరిశీలనతేములను విపులముగా మీకు తెల్పుదుము. ఇందులకు వి. పి. ఖర్చులతో సహా ఫీజు రూ.2-4-0

నక్షత్రజాతకములను తెలుసుకొనుటకును ప్రశ్నా లక్షణములు తీసిపోవుటకును భూత. ప్రేత పిశాచముల బాధలు తొలగించుటకును సమస్త వశీకరణములకును మహా మంత్రయంత్రతాయెత్తులు పంపుదుము.

ఆడ్రెసు:— "మాంత్రిక చక్రవర్తి"

ప్రొఫెసర్ అంజన్, ఎం. ఏ,
అక్కల్పేట్టు, బెజవాడ.

# గ్రాండ్ నేషనల్ స్వీప్ (లాటరీ)

ఐరిష్‌హాస్పిటల్ ట్రస్టు లిమిటెడ్ వారిచే నడుపబడుచున్నది

24 మార్చి 1933 సం॥ తేదిన్ని ఐన్‌ట్రీ (ఇంగ్లాండు)లో పందెము జరుగును

చందా, కేబుల్ ది 24 2 33 సం॥ వరకు టిక్కెట్టు 1-కి రు 8 4 0 లు.

# లింకోలన్ షైర్‌హ్యాండీక్యాప్ స్వీపులాటరీ.

మ్యాచువల్‌క్లబ్బువారిచే నడుపబడుచున్నది

22 మార్చి 1933 సం॥ తేదిని లింకోలన్ (ఇంగ్లాండు)లో పందెము జరుగును.

చందా, మామూలు మెయిలు ది 22 2 33 సం॥ వరకు టిక్కెట్టు 1-కి రు 4 12 0 లు.

పైని రెండుక్లబ్బులటిక్కెట్లున్ను దిగువ విలాసదారుయొద్ద దొరుకును. గనుక సొమ్ముతో ఆర్డర్లుపంపుకోవచ్చును.

టి. వి. రెడ్డి, రాజమండ్రి (తూర్పు గోదావరిజిల్లా.)
అధికారమును పొందిన ఏజెంటు.

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రకాశకుడు, నెల్లూరు వెంకటాద్రినాయుడు, జమీందారీరైతు ముద్రణాలయము, రాజవీధి, నెల్లూరు.